మ॥ రా॥ రా॥ శ్రీ
Reg. No. M. 2730.
నం॥ రం. చందా 3—0—0

# స్వతంత్రరైతు

ప్రతిశుక్రవారము ప్రకటింప బడును.
సంపాదకుడు:— దేశిరెడ్డి శేషురెడ్డి.

సంపుటం ౧ | జనవరి తే ౧౫—౧—౩౨ ది శుక్రవారము. | సంచిక ౧౫

## Spiritual positivism

Iska RamiahNaidu

A theistic humanism, recognises that humanity is rooted in divinity and proclaim the simple creed of the Father-hood of God and Brother-hood of Man.God is not alien and apart from us, God is neither a logical nor historical divinity. We approach Him not as subject to King,not as alien to Autocrat,not as beggar to Benefactor,but as child to Father having legitimate right to his affection and care God is an ever-living and ever-present Reality that can be seen and felt The vividness of perception is equal to the warmth of theheart, for in faith of knowledge and love'belief and trust are one.

We believe in the Fatherhood of God.We believe Him to be Infinite,Omnipotent,Universal In-valuable are His mercies and His commands.We give Him all homage as the Continuer, the Creator,and the Controller of all life.We acknowledge the Superiority of His majesty, greatness and inexplicable obscurity. Every thing of His is invaluable and baffles description. Liberation from bondage depends upon His will,Under the splendor of His majesty we perceive the smile of His foster love;in the nobleness of His might we know the superiority of His providence; and the shadows of the mystic Fact we hold concrete SURETY of the Fatherhood of God. We are very children of God by birth and by being,We are not creatures of the clay but kinsmen of the Spiritual Infinite.It is a fact

In humanity's childhood men first were conscious of the indistinctly appearing presence of God a something mysterious and mighty, Then they learned the further reality of personality,that God was a being seperate single, monarchical and majestic,But in the spiritual evolution of the race there came a time when the person became revealed, and the reality and superiority of God were merged into His Fatherhood.

One day evening, after dinner a Christian Minister and I walking park from ASHBORTON Hotel, London, talked about the subject on 'Personality is Social'. It had obviously made a profound impression on me; for after telling me about it, he said, ,A baby lies in its cradle. It looks and wonders Later it becomes conscious of the personality of the presence, as one distinct and apart from all others." But there comes a time, in the advancement of that child when it recognizes the parentage of the Personality, and when its feeble mind conceives the strange consideration and its tender lips from the new word Father. Hence, it looks and understands, knows and loves

So far as mankind is concerned its parentage is attributed to the evil one. All men are conceived in sin and born in iniquity. If this be true, mankind stands outside the family circle of God, having only the expectation of being mercifully adopted and of enjoying the care of an affectionate father. God has His seat in every region, and whereever He is He has His stores with Him. The Creator Himself creates and Himself watches over His creation. God is our Father, giving to us the life, the nature & and heretage of the superhuman excellence. Let knowledge of God be thy food, compassion thy steward and Divinity ringing every beat of thy heart be thy horn. We are bound to God by the bond of being as well as by the tie of His affections As obviously as our male parent is father in the FLESH God is Father in the Spirit.

We are not adopted, but born in the holy family of God' As liberals, we proclaim the principle in all its Reality and Nobleness. With such a restricted application of the term, the principle is not worth the proclaimation. It degenerates mankind and is a slur upon the race. It bestows us a concession that we believe belongs to us as a ritual Father are we sons, not by the accomodation of name but, by the actuality of nature.

——

## పరమేశ్వరుడు.

(యస్. రామస్వామి నాయుడు గారు.)

ఈజీవుడు నడువవలసిన ప్రయాణములలోకెల్ల పరమేశ్వరుడే శ్రేష్ఠమైన మార్గము. జీవుడు పొందవలసిన ఆనందములలోకెల్ల పరమేశ్వరుడే పరమానందము. జీవుడు చేయవలసిన పుణ్యశ్లోకములలోకెల్ల పరమేశ్వరుడే పుణ్యశ్లోకము. జీవుడు అనుభవించు ఐశ్వర్యములలోకెల్ల పరమేశ్వరుడే మహైశ్వర్యము. ఆనందస్వరూపుడగు పరబ్రహ్మము యొక్క మహానందములో ఒక అంశమును మాత్రమే సమస్తజీవులను అనుభవించుచున్నారు. మోక్షము యెచ్చోటనో, యే కాలమునందో, యే లోకాంతరమునందో, యున్నదని పామరుల అభిప్రాయము. యిది చాలా పొరపాటు. మనోసంకల్పనాశమున్ను తత్పత్తియు యెచ్చోట యేర్పడుచున్నదో అచ్చోటనే మోక్షసామ్రాజ్యమున్నదని మేమునమ్ముచున్నాము. మనము ఎండమావులవంటి సాంసారిక సుఖముల వెనువెంట పరుగులెత్తుచున్నాము. పరుగెత్తినకొలదిని, యెగరొప్పు ఆయాసమేకాని, మహదానందశాంతికములు బిందుమాత్రమైనను, పొందలేక పరితపించుచున్నాము. ఈసంసారములో మాటిమాటికి దెబ్బలుతిని తిని, తుదకు ఆయుష్యాంతమునకే తనువుచింత చేరవలసియే యున్నది. యింద్రియసుఖములని చెప్పబడు సమస్తమును, తుదకు దుఃఖముగానే పరిణమించుచున్నది. ఏలయన మనము భౌతిక నియమములకు లోనయిన వారముగాము. సృష్టియందు సకలాత్మలయొక్క నిజమైన జనమును శాసించు భౌతిక నియమములకంటె, శ్రేష్ఠములయినవి. వీటిని ధర్మనియమము లందురు. ఏదిసత్యమో, ఏది మంగళమో, ఏది పవిత్రమో, దానిని మనము తెలిసికొనవలయును.

సత్య మంగళపవిత్రతలకుస్థానమయిన పరమేశ్వరునితో మనకుగల శాశ్వత సంబంధమును ఎవరును వినాశము కావింపజాలరు. నిరంతర పరమేశ్వర నామ స్మరణచే ప్రేమయుదయించుచున్నది. మోక్షమునకు పలుమార్గములు కలవు ఏమార్గమున బోయినను తుదకు మోక్షమునే పొందెదరు. కలియుగమందు నామములోనెట్టి మహత్తరమగు శక్తియిమిడియున్నదో మనము సులభముగా గ్రహింపజాలము. సంపూర్ణ హృదయముతో స్మరించిన, పరమేశ్వరుడు చెప్పుదానిని క్రమముగా మనకు స్వానుభవముచే నెఱుంగగలము నాయనా! సంకల్పములు యెచ్చోటనుండి పుట్టుచునో మతియెచ్చోట యస్తమించుచున్నవో, యెచ్చోట ప్రకాశము వలన మనోసంకల్పములు కలుగుచున్నవో అచ్చోటే మోక్షస్థానము. నీవెవ్వడవు, నీనిజస్వరూపమెయ్యది విశ్వాల బుద్ధితో మననము జేసిచూడుము.

—

## నష్టపరిహారముల సమస్య

—

అమెరికా:— ఆయుధముల తగ్గించకుంటే యుద్ధ ఋణముల తగ్గింప సాధ్యముకాదు.

ప్రాన్సు:— యుద్ధ ఋణముల తగ్గించకుంటే నష్టపరిహారములు సాధ్యము కాదు.

జర్మనీ:— నష్ట పరిహారములు పూర్తిగా రద్దుపర్చకుంటే, ప్రయివేటు ఋణములు తీర్మానము కాజాలవు.

బ్రిటను:— ఏ విధముగగాని, విశ్రాంతికలిగిన చాలును. జర్మనీ, ఫ్రాన్సు రాజీ పడకుంటే బ్రిటనుకు విశ్రాంతిలేదు.

దిన దినము యుద్ధ సామగ్రి పెంచబడుతూవుంటే యుద్ధ ఋణములను రద్దు చేసినంత మాత్రాన మానవకోటి కేమి లాభముకలుగును? కనుక యుద్ధ సామగ్రి పెంపకమును మానుకొననిదే అమెరికా దేశము యీ పరిహార మహాసభయందు పాల్గొనదట; గాని ప్రాన్సువారికి విషయములో సందేహము పూర్తిగా గలదు. అమెరికా, ఇంగ్లాండులు రెండును కలసి, కుట్రను పన్నుతున్నవని ప్రాన్సుకు సందేహము. పైరెండు దేశములు, ముఖ్యముగా అమెరికావారు, ప్రయివేటుగా జర్మనీకి తమఋణములను తీర్చుకొనుటకుగా ఎక్కువదగ్గిన్ను అప్పు యిచ్చియున్నారు. అమెరికావారు యుద్ధఋణములను చెల్లింప నిదానింపుడని ఏలచెప్పుననగా, జర్మనీలో అమెరికాలోని ప్రయివేటువ్యక్తులు తమ సొమ్మును వసూలుచేసి కొనుటకేనట. జర్మనీవారు, ప్రాన్సు, ఇంగ్లాండులకు తమఋణములను చెల్లింప నవసరములేదని నోటీసు నొసగబడుచు వెంటనే, జర్మని బ్యాంకర్లు తాము పయిదేశములకియ్యవలసిన సొమ్మును వెంటనే చెల్లింపవలయునని ఒత్తసాగిరి. ఇందుచేత ప్రాన్సు యీ మాటలకు అంగీకరింపదు. ఎలనంటే, జర్మనీ యీయవలసిన ఋణములను వెంటనే పుచ్చుకొనక వాయిదా యిచ్చి

నహో. యూరోపులనే, అమెరికా, బ్రిట
నుకాంక్షల్లు, జర్మనిలో నెత్తురు లేకుండా
చేసివేయగలరు. అప్పుడు తాను జర్మ
నినుండి ఏమియును పొంద జాలమని
గ్రహించినారికి నమ్మకము అందుచేత. వారి
న్ని అమెరికా ఇంగ్లాండుల కియ్యవలసిన
మొత్తములను తగ్గింపకపోతే, తాను జ
ర్మనీ వాయిదాలకు ఇయ్యకొన జాలదట

ఎట్లయిన జర్మనికి కష్టమే. ప్రారంభ
ములో, ప్రియుడేలు వ్యాపారులో జర్మ
నీని బాధించజాలకతప్పదు.

పాపము! జర్మనీయేమి చేయగలదు.
తినవస్తుంగాను ధాన్యము. కొంచము గ్ర
ములను తీర్చుకొనవలెనన్న తనవస్తువులను
ఎగుమతి చేయటద్వారా తీర్చుకొనవలెను.
గాని ఇతర దేశములవారికిని గిట్టదు. వ
స్తువులను దిగుమతి చేసిన, స్వదేశశాక
ము, తమచేతిపనులు భంగపడునని వా
రిభయము. జర్మని బాధలు అపారముగ
నున్నవి.

---

అమెరికాలోని ఇండియా విద్యార్థి
సంఘ
కొత్త సంవత్సర కార్యక్రమము.

---

(1) వివిధవిశ్వవిద్యాలయములయం
దును ఇతరసంస్థలయందును ఉపన్యసించు
టకు ప్రఖ్యాతపురుషులను ఆహ్వానించుట

(2) అమెరికా పండితులకు, విద్యా
భిమానులకు, భారతవర్ష హితాభి
లాషులగు ఇతరులను భరతవర్ష సంద
ర్శనార్థం పంపుట.

(3) ఉపనిషత్తు యొక్క ప్రచారము
ను ప్రచురించుటకొక పత్రిక నెలకొ
ల్పుట. ఇందు క్రొత్తపుస్తకముల ప్రక
టనలు, ప్రదర్శనములు, ఉపన్యాసములు
హిందూ దేశము అమెరికాల నుండి
వచ్చుక్రొత్తవిద్యావిషయములు ప్రచు
రింపబడును.

హిందూదేశములోనిగనీ, హిందూ
దేశము నూదగాని వ్రాయబడిన ముఖ్య
గ్రంధములను ఆంగ్లమునప్రచురించుట
భరత వర్షమును గూర్చి సాహిత్య,
నాటక, లలితకళ, చరిత్ర, [illegible],
గూర్చి నూతన పరిశోధనచేసి వ్రాయబ
డు గ్రంధములను ముద్రించుట.

క్రమముగా సంపూర్ణ భారతవ
ర్ష విజ్ఞాన సర్వస్వయమును ప్రకటిం
చుట.

వాషిన్న, ఉపనిషత్తుయొక్క న్యూయా
ర్క కేంద్రమునందు ఆంగ్లమునందు
ఇండియాను గూర్చిన ఉద్గ్రంధముల
గ్రంధాలయమును నెలకొల్పుచూ, సం
యుక్తరాష్ట్రములవిశ్వ విద్యాలయముల
లోను, ఇతర గ్రంథాలయములలోను,
భరతవర్షమునకు సంబంధించిన గ్రం
ధములను చేర్పించుట.

భారతీయకళలను ప్రదర్శించుట, భా
రతీయ నాటకరచనలను ప్రోత్సాహిం
చుట. అమెరికా నాటకశాలలలో మా
ట్లాడు చిత్రముల ప్రదర్శించుట.

భారతీయ వేదాంత శాస్త్రమును
జన సామాన్యమునకు జీవితము నకు
అనుగుణ్యమగునట్లుశాఖను నెలకొల్పుట.

---

బాబురాజేంద్రప్రసాదు గారికి
6 మాసములు శిక్ష వేయబడెను.

---

## విదేశపు చక్కెరలు.

---

ఈ చక్కెరలు సనాతన ధర్మ ధ్వం
సకములుగా నున్నవి. రుధిర, శల్య సం
సర్గములతో వీనిని తయారు చేయు
చున్నారు. ఇవి అపవిత్రములైనవి.
ద్విజులకు భక్షణీయములుకావు. ప్రతి
సంవత్సరము 16 కోట్లు రూపాయల
విలువగల చక్కెరలు దిగుమతి యగు
చున్నవి. ఇనుకచక్కెరయందు చాలా
న[illegible]గ్గలదని గొప్ప గొప్ప డాక్ట
ర్లు [illegible]న్నారు. చక్కెరజీర్ణము
కానిదై యుండుటయేగాక నానా
విధములైన రోగములకు మూలస్థాన
మైయున్నది. బాలకులకు ఈ చక్కెర
యే మృత్యురూపమై యున్నది. ఈ
విషయమును గురించి బ్రహ్మశ్రీ ఘంట
యారం చిదంబరయ్యగారి ప్రచారము
వల్ల చాలా తగ్గిపోయినది. ఈ సంవ
త్సర పుష్య శుద్ధ పాడ్యమినుండి చక్కె
రలు తెప్పించడములేదని మహారాజశ్రీ
వంకదార గురుమూర్తిశెట్టి కలవల పె
ద్దసుబ్బయ్యశెట్టి గ్రంధే రామయ్యశెట్టి
గ్రంధే లక్ష్మయ్యశెట్టి శనగల గూ
డూరు సుబ్బరాయుడుశెట్టి పుట్లూరు
సుబ్బయ్యశెట్టి దేవరశెట్టి వెంకటసుబ్బ
య్యశెట్టి కర్నాటి బాలవెంకటసు
బ్బయ్యశెట్టి లక్కొండె వెంకటరమణ
రావు వీరందరును విక్రయించడము
లేదని చేసిన ప్రతిజ్ఞానములు సఫలమ
గుట నిస్సందేహమై యున్నది. వీరలం
దరు చాలా గొప్పవారు. పుష్యమాస
మునుండి చక్కెర బహిష్కారము వి
జయమగునని నమ్ముటకు యేలాటి సం
దేహములేదు. ధర్మోవర్ధతి వర్ధతః.

(అని జమ్మలమడుగు విలేఖరి.)

(త్రిలింగ.)

---



స్వతంత్ర రైతు.

శుక్రవారము.

15—1—32.

# ఈశ్వర మాయ.

—

రౌండు టేబిలు అనంతరము సంస్కరణముల యుగము ప్రారంభమగునని యును, ఇర్విన్—గాంధీసంధి శాశ్వతికముగాక, శాశ్వతమగుననియును అందరును ఉవ్విళ్ళూరుచుంటిమి. రౌండుటేబిలు సమావేశము తరువాత మహాత్ముడు కాంగ్రెసువారి అభిమతము నెట్టిదియో తెలుపునాయని ఆశించుచుంటిమి, తరువాత మాటలాడుకొను గునలు ప్రతికూలవైఖరులు చేయుచుండిన ఊహలు, సందేహాస్పదములుగనే యుండెను. గానిమహాత్ముడు ఇండియా కార్యదర్శితోడిన కేబిలున కొసగిన ప్రత్యుత్తరము వలన దేశమున శాంతినెలకొనగలదని తలచితిమి గాని పరిస్థితులు తలపని తలంపులయినవి. దొరతనమువారు కాంగ్రెసుమీదను, కాంగ్రెసువారు దొరతనము వారిమీదను నిందలను మోపుటయు, మున్ముందు ఇరుభాగులవారికిని మనస్సులు విరిగిపోవుటయు, దొరతనమువారు ఆర్డినెన్సులను ఒకటి వెంటనొకటి ప్రయోగించుటయు, కాంగ్రెసు వర్కింగు కమిటీవారు బొంబాయిలో సమావేశమై సత్యాగ్రహ తీర్మానములను గావించి, వైస్రాయిగారికి తంతినంపియుండుటయు బంధితులగుటయు, నేటికి చరిత్రాంశములయినవి.

తుదకు ఫలితమేమయినది! శాంతి వాతావరణము చెదరిపోయినది. ఒకవంక శాసనోల్లంఘనము. ఒకవంక కఠిన నిర్బంధములును స్వేచ్ఛాపహరణము గావించుచున్నది. ఆవులు ఆవులు పోట్లాడుటయు. లేగలకాళ్ళువిరుగుటయు, తటస్థపడినది. నేటికే ఆర్థిక పరిస్థితుల నుండి తెన్నుగానక తబ్బిబ్బులగు రయితు సోదరులకీ అశాంతి గోరుచుట్టుమీద రోకటిపోటు లాగయినది. శాంతిమార్గ వ్యవహారము సాగించి కాలముగడుపుకొను పరిణామము ఈ పరిస్థితులు ప్రాణసంకటములయినవి, చేతి పనుల వారలకును శాంతియు లేదు, వ్యాపారము జరుగ జాలదు. వేమే? భరతవర్షమున నేడెవ్వరికిని శాంతియు లేదు. ఆకాశము మేఘావృతమై యున్నది. ఇందు చీకట్లుపెరిగిపోవుచున్నవి. ఒక్కమెరుపు మెరయుననను నేటికి పొడగట్టకుంట విచారకరము ఇరువాగుల వారును పంతముసాగించి, బలాబలప్రదర్శనములు గావించుకొను చుండినపుడు, పరమేశ్వరా! ఎట్టి సంబంధమును లేక, చల్లగా బ్రతుకదలచిన మధ్యజనులను ఎవ్వరు కాపాడెదరు?

మేము ఈ అశాంతి కారణములకు కారకులెవరో అనుమానింపము విమర్శింప దలంపము. ఏపక్షమువారి న్యాయము నిర్ణయించుటని మాదికాదు. మేము తటస్థులమని యూరకొనుచూ యుండిన, హృదయము మాకందులకు శక్తిలేక యున్నది. జనసామాన్యము సేయుచున్న బాధలకు ఎవరు బాధ్యులుగారు? జగన్నాటక సూత్రధారుడే సృష్టిలయములకు మూలకారణము అనుమానమునకు దూరములయి యెట్టికార్యమును జరుగదు. ఈచర్య నియమము యీశ్వరమాయయే ఈశ్వరుని క్రీడా విలాసమునకుగా యీజగన్నాటకము ఆడబడుచున్నది. మనము కేవలము పాత్రధారులు ప్రేక్షకులము.

—

## 205 జమీనులు వేలమునకు వచ్చుట

వంగదేశములో పాబ్నాజిల్లాకలెక్టరుగారు రివిన్యూ చెల్లింపనందున 205 జమీనులను వేలమునకు ప్రకటించినారు. యీజమీనులలో హెచ్చువ భాగము ధనికులకు సంబంధించినవే సాధారణపరిస్థితులలో వీరు పన్నులను సులభముగ చెల్లించుచుండిరి. గానిఇప్పటిఆర్థిక దుస్థితి మూలమున వీరికి ఋణములు సయితము పుట్టవయ్యెను. రివిన్యూఅధికారులు వేలము వేయుటకు తీర్మానించిరో, సరియగు ధరలు సయితము పడవ తెలియనిచున్నది.

—

కాంగ్రెసు సభ్యులకు భోజనము గాని బసగాని ఇవ్వగూడదని పోలీసు వారు విశాఖపట్టణమున నోటీసు నిచ్చిరి.

—

శ్రీ, శ్రీ, శ్రీ, వేంకటగిరి కుమారరాజా సాహెబులవారగు శ్రీ, శ్రీ. సర్వజ్ఞ కుమారకృష్ణ యాచేంద్ర బహద్దూరు వారు. ఆంగ్లదేశమునుండి ప్రప్రథమమున పోలూరుతాలూకాకు విజయముచేసిన కాలమున 6—1—1932 బుధవారమురోజు సాయంకాలమున. మీటింగుసమయమున, వన్నూరు పోలూరు పురవాసియగు శ్రీయుత బాలకవి, కోవూరు శేషాంక మూర్తిశర్మగారిచే రచియింపఁబడి. శ్రీ రాజా సాహెబులవారి—మొగిల, సీతత్కవి గారిచే గంభీరముగ చదువఁబడి శ్రీ శ్రీ వార్లకు సమర్పింపఁబడిన:—స్వాగత పద్యములు.

సీ॥ బంగారుయాచేంద్ర ప్రభునేరిప్రిపిసి • తామహాయుండనఁగనీధరణినేలె?
సర్వజ్ఞుఁడను పేర జగతిపాలించిన • ధన్యుఁడెవ్వాని ప్రపితామహుండో
భళిర! శ్రీరాజగోపాలకృష్ణుండను • ధరణీశుఁడెవ్వానితండ్రితండ్రి
గోవిందకృష్ణుఁడగు కువలయాధీశుండు • యెవ్వానిజనకుఁడై యింపుగూర్చె

సీ॥ పట్టిసర్వజ్ఞభూపాల తనూచమౌళి • ఆయురారోగ్యభాగ్యంబుల నవశతము
దయాయుదారతనొనగూర్చి భయములణచి • సత్వమంగళ శుభములొసఁగుగాత.

క॥ శ్రీవెలుగోట్యన్వయవం! శ్యావిర్భవుఁడయినయట్టి సర్వజ్ఞకుమా!
రా! వేంకటగిరినాయక! సూ! వినుశ్రీకృష్ణయాచ! సుస్వాగతమా!

ఉ॥ ధారుణినాథ! నీప్రజల • దైన్యముబావను దీక్షబూనియా
కోరికతో విదేశములకున్ జనుదెంచ్చ దలంచి మోదలో
వారిధిపైప్రయాణముశోభంబుగఁజేసియు నీవులండనున్
జేరఁట రాచకార్యములచే బరితృప్తినిఁబొంది వెండియున్!

క॥ ఇటలీ దేశముఁ కేగియు, పటనుండి స్వదేశమునకు సరుదెంచిననీ
ఘటనా ఘటనసమర్థత! నెటులెంచు కుమారరాజనృపతీ! వినుమా

సీ॥ ఆదితప్పనియట్టియాల్లసర్వజ్ఞాంశ • నీయందెయున్నది నిక్కువముగ
శూరమనోభూమిపాలింపఁగలశక్తి • నీయందెయున్నది నిక్కువముగ
శాంతపౌరుషముల శంభుతనూజాంశ • నీయందెయున్నది నిక్కువముగ
సిరివిభవంబుచే చెలఁగు శ్రీకృష్ణాంశ • నీయందెయున్నది నిక్కువముగ

గీ॥ నందుచేతనెయిడిరి నీకఖలబుధులు • నౌర! సర్వజ్ఞభూపకుమారకృష్ణ
యాచరాజేంద్ర పేరు సంకోచమేల • భళిర! వేంకటగిరిశ్రీకుమారరాజ!

సీ॥ మాటఁదప్పనివాఁడు మారాజపుత్రుఁడింక • యనునీ ప్రజల పల్కులరయుమయ్య
సర్వదిక్కులఁబాపి స్వాతంత్ర్య మొసగూర్చు • ననునీ ప్రజలపల్కు లరయుమయ్య
మనకు సౌఖ్యముఁ గల్గ బహులాభములఁ గూర్చు • ననునీ ప్రజలపల్కు లరయుమయ్య
కష్టములన్నియుఁ గడచెబో యికనేమి • యనునీప్రజలపల్కు లరయుమయ్య

క॥ అరసివారితలంపుల సరసముగను • పూర్తిచేసినమొదల సత్కీర్తిగలుగు
నీదురాకప్రజలకు నామోదమయ్యె • నిత్యుదుశ్రీమత్కుమార రాజేంద్రచంద్ర!

క॥ దేవబ్రాహ్మణక్షేత్రము • లే విధముగ నైనఁ గాచుచు హెచ్చుగనో
భూవర! ఖ్యాతి జెందుమ • కావుము నీ ప్రజల నెపుడు కరుణాన్వితుఁడా।

ఆ। క। మేటి బిరుదము లెల్ల ధాటిగా బొందియు • పాటెరటంచు జనులు వొగడ
బిరుదములఁ గ్రహియించి సరసంబుగా రాజ్య • పాలనంబొనర్చు భద్రముగను।

ఉ। ఆర్యజనాభివందిత కళాన్విత! రాజకులాబ్ధి చంద్ర! యౌ
దార్య గుణాఢ్య! నీకు మము ధన్యులఁ జేయఁ దలంచి వేగ మా
కార్యములన్ని దిద్దుటకుగా మది నెంచియు నిందుఁ జేర మీ
చర్యలు చాలు కాన్కనఁగఁ జాలక నేను సభాస్థలంబునన్
ధైర్యముఁ బూని పద్య రచనంబుల హారముఁ గూర్చి యిచ్చితిన్।

చ। అరయుము రాజధర్మము, లనారతమున్ ప్రజలందు ప్రేమచే
వెలయుము సర్వసౌఖ్యముల వర్ధిలజేసి శుభంబుగా నునీ
యరులఁ జయించి యెల్లరును "హౌర"! యనంగ యశంబు నందినీ
స్థిరమగు రాజ్యవైభవముఁ జేకొనవయ్య కుమార రాణ్మణీ॥

మ। జనపాలా! భవదీయ పాలనమునన్ సౌఖ్యంబుచే నీప్రజల్
అనృతం బెప్పుడు పల్కకన్ నెపుడు సత్యంబే దృఢంబంచు స
ద్ఘనతం జెందురుగాత, యాచంద్రపతీ! ధరిత్రీశ! శేషాంక మూ
ర్త్యను నామాంకుఁడ, విప్రుఁడన్, కవిని నీ కారోగ్య భాగ్యాయువుల్॥

ఆ॥ క॥ జయము వేంకటగిరి క్ష్మాపాల! ధీశాల! శుభము శోభనాంగ! సుగుణశీల!
పరమభక్తి నిచ్చు భావ్యగ ద్వాదశ రత్నమాల గొనుమ రాజచంద్ర!॥

ఈ పద్యములఁ జదివిన యనంతరము, కరతాళ ధ్వనులు చెలరేగ, శ్రీ వారిమృదు మధుర వాక్యములచే సభ జయప్రదముగా ముగింపఁబడినది. తదుపరి సభ్యులెల్లరకు శ్రీవారి నగళ్లయందే

అల్పాహారవిందొసఁగబడియె.

సర్వేజనా స్సుఖినో భవంతు.

---

కాంగ్రెసునకు ప్రత్యర్థులుగా నిమ్న జాతులవారు, మస్లిములు, ఇతర అల్ప సంఖ్యాకులు, కాంగ్రెసు వారితో కూడ తుదగా, నిరోధక ప్రదర్శనములు, గావిం చుటకుగా కలకత్తా యూరోపియను అ సోసి యేషనువారు ఏర్పాటుల చేయు చున్నారనియును, ఇంగ్లాండులోని బ్రి టిషు వర్తక సంఘమువారు వీరికి ద్ర వ్యసహాయము చేతురనియును, బొం బే క్రానికలు ప్రకటించినది—

## రౌండు టేబిలుసభ నివేదికలు ప్రకటింప బడుట.

—

లండనులో జరిగిన రౌండుటేబిలు సభకు సంబధించిన ఫెడరలు స్ట్రక్చరు కమిటీ మైనారిటీసు కమిటీ యూరెండు కమిటీల నివేదికలను బ్రిటను దొరతన ము వారు ప్రకటించిరి. 10 లక్షల మాటలను 600 పేజీలును కలవు వెల 25 షిల్లింగులు. సంపుటము 13 అంగుళములు పొడుగును 8 అంగుళ ములు వెడల్పును ఒక అంగుళము దళ సరియును కలిగియున్నది. బైబిలు లో నున్న మాటల సంఖ్యకంటెను దీని లోని మాటల సంఖ్య హెచ్చుగా నున్నది. (రాయిటరు.)

—

## (౧) ఫ్రాంచైజుకమిటీ సభ్యుల పేర్లు.

---

15 మంది సభ్యులు

ఆంగ్లేయులు

1. లోథియను ప్రభుగారు (అధ్యక్షుడు)
2 సర్ ఎర్నిస్టు బెన్నెటుగారు ఎం. పి.
3 ఆర్. ఏ బట్లరుగారు ఎం. పి.
4 డఫిన్—ఆవాప్రభువుగారు.
5 సర్ జాను కెరుగారు.
6 మేజరు జే. జే. మిల్నరుగారు ఎం. పి
7 ఆనరబిలు మేరీఅడాపికుఫర్డుగారు.
8 ఆనరబిలు ఇ మిల్లరుగారు,

భారతీయులు

9 డాక్టరు బి. ఆర్, ఆర్. అంబేద్కరుగారు.
10 ఖానుబహదరు అజీజులుహకుగారు.
11 సర్ మహమదు యాకూబుగారు.
12 దివానుబహదరు. ఏ, రామస్వామి మొదలియారుగారు.
13 శ్రీమతి సుబ్బరాయను సతిగారు.
14 సర్. సుందసింగు మజితియాగారు.
15 రావుబల్వంత తంబేగారు.

కార్యదర్శులు

జయరత్నంగారు.

లయితు వెయిటుగారు.

సహాయ కార్యదర్శులు

ఎసు. పి. థాంపసుగారు.

టి. వార్డుగారు.

---

## (౨) ఫెడరేటెడు ఫైనాన్సుకమిటి

---

5 గురు సభ్యులు

ఆంగ్లేయులు

1 రైటు ఆనరబులు యూస్టిసు పెర్సి ప్రభువుగారు ఎం. పి. (అధ్యక్షుడు)
2 సరు లూయిసు కెర్షాగారు.
3 ఎఫ్. పి. రాబిన్సనుగారు.
4 లెఫ్టినెంటు కల్నలుహక్సరుగారు.
5 నవాబు సరు మహమదు అక్బరు హైదరీగారు.

కార్యదర్శులు

శంకరరావుగారు.

కే. అండర్సనుగారు.

---

## (3) ఇండియను స్టేట్సు ఎంక్వైరీకమిటీ

---

7 గురు సభ్యులు

1 రైటు ఆనరబులు జే. సి. సి. డేవిడ్సనుగారు ఎం. పి. (అధ్యక్షుడు)
2 హేస్టింగ్సు ప్రభువుగారు.
3 మేజరు జనరలు సరు రాబర్టు హచ్చిన్సనుగారు ఎం. పి.
4 సర్ రెజినాల్డు గ్లాన్సీగారు.
5 సర్ మారిసు గ్వయిరుగారు.
6 సర్ చార్లెస్టూవర్టువిలియమ్సుగారు.
7 జే. ఎసు. మార్టినుగారు.

కార్యదర్శులు

పి. జే. పాట్రికుగారు

కే. ఎసు. ఫిట్జిగారు

---

## (౪) రౌండుటేబిలు సభ వర్కింగుకమిటి

---

21 మంది సభ్యులు

1 విల్లింగ్డను ప్రభువుగారు అధ్యక్షుడు
2 ఇ. సి. బెంథాలుగారు.
3 బొబ్బిలి రాజాగారు.
4 రావుబహద్దరు వి. టి. కృష్ణమాచారిగారు.
5 నవాబు సర్ నియాకట హయాతు ఖానుగారు.
6 సర్ మనుబాయి మెహతాగారు.
7 నవాబు సర్ మహమదు అక్బరు హైదరీగారు.
8 సర్ మిర్జా మహమదు ఇస్మాయిలుగారు.
9 ఏ. హెచ్. ఘుజనవీగారు.
10 ఎం, ఆర్. జయకరుగారు.
11 ఎన్. ఎం. జోషీగారు.
12 డాక్టరు బి. ఎసు. మూంజీగారు.
13 సర్ ఏ. పి. పాత్రోగారు.
14 సర్ సి. పి. రామస్వామి అయ్యరుగారు.
15 సరు తేజబహదురుసప్రూగారు.
16 డాక్టరు షఫతు మహమదు ఖానుగారు.
17 కెప్టెను షేరుమహమదుఖానుగారు
18 రావుబహదరు శ్రీనివాసనుగారు.
19 సర్దారుసహెబుసర్దారుఉజ్జలసింగుగారు.
20 జాఫరుల్లాఖానుగారు.
21 సర్ పురుషోత్తమదాసు ఠాకూర్దాసుగారు.

(వీరుపాల్గొనెదరో లేదో తెలియదు.)

కార్యదర్శులు—

ఏ. లతిఫ్‌గారు.

బి. రామారావుగారు.

# విశ్రాంతి భవనము, నెల్లూరు.

## బైటవారలకిచట గల సౌకర్యము మరెచటను లభ్యపడదు.

ప్రస్తుత ఆర్థిక పరిస్థితులనుబట్టి మా భవనములో భోజన ఛార్జీలు తగ్గించవలయునని మా మిత్రులు సలహా నొసంగుటచే నష్టకష్టములకు వెనుదీయక తగ్గించడమైనది.

కల్తీలేని నెల్లూరు బియ్యముతో మామూలుగా నొసంగు అన్న పదార్థములతోటి పూట 1-కి భోజనం 0.4.0 మాత్రమే.

మా భవనములో ఏర్పాట్లన్నియు ఆరోగ్యముగను, పరిశుభ్రముగను రుచికరముగను వుండియు మహాశయులకు సయితము రా నవకాశము కలుగునట్లు ఏర్పాట్లు చేసియున్నాము. ఆంధ్రులు తప్పక మాకు ప్రోత్సాహముచేయ ప్రార్థన.

| | |
|---|---|
| పూట 1-కి భోజనము | 0—4—0. |
| నెల 1-కి భోజనము | 10—0—0. |
| స్పెషల్ భోజనము పూట 1-కి | 0—6—0. |
| మేలురకం కాఫీ కప్ 1-కి | 0—1—0. |

గదులు, స్నానములు, టిఫిన్‌లు, వగయిరాలకు ప్రత్యేకచార్జి.

డి. శేషారెడ్డి, ప్రొప్రయిటరు.

## స్వదేశీవస్త్రములు

మావద్దనుండు:—

ఖద్దరు వస్త్రములు, పందలపాక వస్త్రములును, బొంబయి, నాగపూరు, అహమదాబాదు. మిల్లులు(కాంగ్రెసు వారిచే అంగీకరింపబడినవి) రంగుపడ్డలు, చీరెలు ,నూలు, వగైరాలు మావద్ద సరసముగా దొరకును.

## స్వదేశీ సిగరెట్లు,

Certified by the The Bombay Provincial Congress Committee




వెలంపల్లి రంగయ్య.
స్టోన్ హౌసు పేట, నెల్లూరు.

Edited and Published by D. Sesha Reddy and Printed at the Simhapuri Press, Nellore.